చండీదాసు హితోపదేశం

నిదానంగా ఆలోచించలేని రోజుల్లో దానయ్య ఒక జానకమ్మని వరించి ముచ్చటకొద్దీ చాంద్ బీబీ అని పిలుచుకునే వాడు. పెళ్ళయిన కొన్నాళ్ళలోనే పేరు పొరపాటని చటుక్కున గ్రహించి 'చండిక' అని పిలవాలని ఉబలాటపడ్డాడు కాని, ఆనాటికే ఆమె చేతులో కీలుబొమ్మ అయిపోయాడు. దరిమిలా చండీదాస బిరుదాంకితుడయ్యాడు. చాంద్ బీబీ ఉరఫ్ చండిక నిద్రలేచేసరికి స్నానాదికాలు ముగించి కాఫీ చేసేస్తాడు దానయ్య. ఆమె ముందు లేస్తే దానయ్యపూ గ్యాపరాలగురించి అష్టోత్తర శతనామావళి అంత అనర్గళంగా చదివేస్తుంది. అందువల్ల అతనే ముందర లేస్తాడు.

"గట్టిగా చివాట్లు వేశారా?" అంది చండిక.
"మొహం వాచేలా." అన్నాడు చండీదాసు.
మావగారి జీవితం చూసి కోడలు, కోడలు కాపరం చూసి అత్తగారు, పొరపొచ్చెం లేని కాపరానికి కీలకం గ్రహించారు.

కందా, మామిడికాయ, వగైరాజాతి కూరలకి దానయ్య చెక్కు తీసి పెడతాడు. పూర్వం ఒకసారి చండిక ఇటువంటి బండపని చేసేసరికి చేతులు కందిపోయాయి. ఒకసారి బొటనవేలు తెగింది. ఆరోజున చండిక కెసంగి సూర్యుడిలా ప్రేలిగిపోయింది. దానయ్య ఆ రోజున ఉపవాసం, అన్నాడు లంకణం చేశాడు. మొదటి రోజు తిరిగి రెండవరోజు వండిన కూరను చండిక బలవంతంమీద మూడోరోజున ఆరగించాడు.

"ఈ కూరని చెయ్యి నాలుక ఉన్నవాడు కూడా మెచ్చుకోలేడు" అన్నాడు అప్పటికి రెండు నాలుకలతో మాట్లాడ నేర్చిన దానయ్య. అతనికి రెండు నాలుకలూ దురద పెట్టాయి. మొదటిది కందకూర ప్రభావం వల్ల రెండోది, రెండురోజులు తిండిలేదు గదా అని చండిక కాస్తమంచిగా ఉండడం వల్ల.

కందకూర తింటూ చెయ్యి నాలుక ఉన్నవాడు కూడా దీన్ని మెచ్చుకోలేడని దానయ్య అన్న మాటలలో రెండర్థాలు కనబడడంతో చండిక మండి పడింది.

ఆ తరవాత దానయ్య నోట్లో నాలిక లేనివాడయిపోయాడు. తెల్లవారకుండా నిద్ర లేవడం, స్నానాదికాలు ముగించడం, కందా కాకరకాయవంటి కూరలన్నీ దురదా చేదూ అనకుండా నోరుమూసుకు ఆరగించడం వంటి పెన్నో అలవరచుకున్నాడు.

కొన్నాళ్ళకి కొడుకును కన్నాడు. ఆ కొడుకు పాతికేళ్ళవరకూ అమ్మ చెప్పు చేతుల్లో బంగారుబొమ్మల్లె బాచాలకొండల్లె పెరిగి, హఠాత్తుగా ఒకనాడు పెద్దవాడై, అమ్మనెదిరించి, కాలేజిలో ఓ అమ్మాయిని ప్రేమించి మరీ పెళ్ళిచేసుకున్నాడు. దరిమిలా బస్తీలో కొలువుకి కుదిరి కాపరం పెట్టాడు. దానయ్య అడపాతడపా బస్తీవెళ్ళి కొడుకు సంసారం తీరుతెన్నులు చూచి, భార్యకా భోగట్టా చెబుతూ వుండేవాడు. కొత్తలో దానయ్య, 'జానకమ్మ ఉరఫ్ చాంద్‌బీబి అనే చండిక'ల సంసారంలాగే అన్యోన్యత కనబడింది. దరిమిలా కనబడడం మానేసింది. ఏడాది తిరిగేసరికి కొడుకునే పైచెయ్యిగా చెలామణి అవుతున్నట్లు ఊహానోచింది దానయ్యకి. వింతగా కనబడింది.

ఒకరోజున 'చండీదాస మండలి'లో ఈ ఊహ బయటపెట్టాడు. చండికవంటి భార్యలు గలవారంతా ఈ మండలిలో సభ్యులు. తమ భార్యలు ఎలా రాచిరంపాన పెట్టేదీ వెళ్ళబోసుకుంటారు. ఈ గోష్ఠికి రాగలగడం ఒక సుఖం. కాబట్టి, ఈ సౌఖ్యానికై తామెంత కష్టపడ్డదీ చెప్పుకుంటారు. మండలి సభ్యుల పేర్లు (గోష్ఠిలో మాత్రమే) చండీదాసు, ఉమాపతి, రమాపతి మొదలైనవి. అన్నీ భార్యల పేర్లనుబట్టి ఏర్పడుతాయి. ఒక చండీదాసు చెప్పే కష్టాలు విని, మిగతా వారిలో కొందరు సానుభూతి, ధైర్యసాహసోపేతులైనవారు సలహాలూ ఇస్తారు - పెళ్ళాలకు తెలిస్తే తెలిసిందిలే అన్న ధీమాతో.

దానయ్య ఒకనాటి గోష్ఠిలో తనకొడుకు కాపరం ముచ్చట చెప్పి, "ఏడాది తిరిగినా మావాడిదే పైచెయ్యి సుమండీ" అన్నాడు. సదస్యులంతా ఇది సాధ్యమా, సంభవమా అని విస్తుపోయారు—మానవాళి భవిష్యత్తుకి అది మంచిదో చెడ్డదో ఎవరూ నిర్ధారణ చెయ్యలేకపోయారు.

"మా ఆవిడని కనుక్కుని రేపు చెబుతాను" అన్నాడు దానయ్య చివరకి.

ఆరాత్రి అతను ఇంటికి వెళ్ళేసరికి ఆవిడ ఎన్నడూ లేనంత ఆదరంతో అన్నం పెట్టింది.

"అబ్బాయి వచ్చి వెళ్ళాడు" అంది.

"ఎప్పుడూ" అన్నాడు దానయ్య.

"ఎప్పుడేమిటండీ నా బొంద. సాయంత్రం మీరు ఊరెళ్ళే దాకా రాలేదని మీకు తెలుసు గదా. ఇప్పుడు మీరొచ్చాక నేను చెబితే, ఎప్పుడూ అంటూ అడుగుతా రేమిటండీ. అయినా దృష్టి ఇక్కడుంటేగా" అంది ఆవిడ.

దానయ్య, ముహూర్తబలం అనుకూలంగా లేదని గ్రహించి నోరుమూసుకున్నాడు.

"కోడలు పిల్లవాణ్ణి రాచి రంపాన పెడుతూందిట నిత్యం పోరేసట. కుర్రాడు దాంతో వేగలేక చిక్కి సగమైపోయాడు. కొంపు కస్తూ ఇక్కడ ఆగి ఇవన్నీ నాతో చెప్పకు పోవాలు ఇదేపో మూసుకున్నాగన్న. వాడు యతిఅంటే అది ప్రతిఅంటుందిట... వాడేం మొగుడనుకుందో నౌకరీ వెధవనుకుందో" అంది జానకమ్మ ఉరఫ్ చండికేశ్వరి.

తన కళ్ళకి వీరాధివీరుడుగా కనబడ్డ కొడుకు నిజంగా అంతటివాడు కాడని భార్యవల్ల గట్టిగా తెలుసుకోగానే తన అంచనాలు వేసే శక్తి ఎంతగా దెబ్బతిందో, ఆలోచనాశక్తి ఎంత కుదించుకుపోయిందో దానయ్యకు కొంత స్ఫురించింది.

'అన్యోన్య దాంపత్యం' స్థిరపడడానికి తన కొడుకు ఇంకా అన్నిఘట్టాలూ దాట

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

ర వ ణ

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

★ చండీదాసు హితోపదేశం ★

> **తీర్పు**
>
> "అదుక్కు తినమని తిట్టాడండి" అని ఫిర్యాదు చేశాడు ఒక ఉద్యోగి తోటి ఉద్యోగిమీద.
>
> మేనేజరు చాలాసేపు ఆలోచించాడు. "అంటే అన్నాడు. అదుక్కు తినొద్దులెండి" అన్నాడు గంభీరంగా.

లేదని తట్టింది. దాటించేయడం ఎంతసేపులే అనుకున్నాడు.

దానయ్య ఆవకాయముద్ద ఒకటేనమిలి మింగేలోగా ఆవిడ, "రేపే మీరూ బస్తీ వెళ్ళండి. వెళ్ళి దానికి మొహం వాచేట్లు చివాట్లు వెయ్యండి" అని రెండు అజ్ఞలు 'లేకపోతే, నేనేబయల్దేరి దానిసంగతి కనుక్కుంటా' అని ఒక హెచ్చరిక జారీ చేసింది.

వెళ్ళినపుడు నడిచి వెళ్ళమంది. వచ్చినపుడు పసిడమీద రావడానికి కేవుడబ్బు లిచ్చింది. దానయ్య మర్నాడు తెల్లవారుతూ ఉండగానే తిరవాణి అన్నం తినేసి, కండువా భుజానవేసుకుని, ధైర్యం కాఠిన్యం మొహాన పులుముకొని పట్నం బయల్దేరాడు. కొలవవొడ్డు చేరగానే శుభ్రంగా మొహం కడుక్కుని ప్రయాణం కొనసాగించాడు. ఉదయం ఎనిమిది వేసేసరికి అడంగి చేరి తలుపు తట్టాడు.

కోడలికి మావగారంటే ఎంతో గౌరవం. తన తండ్రిఅంత మంచివాడని మంచి నమ్మకం. అందుకని, తలుపుతీసి మళ్ళీ నిద్రపోకుండా వెంటనే మొహం కడుక్కుని, కాఫీ చేసి, ఆయన కిచ్చింది.

దానయ్యకి కాఫీ అంటే పంచప్రాణాలూనూ. అయినా ఆ రోజుదయం తరవాణి దాహం పుచ్చుకుని బయల్దేరాడు. సరే కాఫీతాగి, కోడలి కుశలం అడిగాడు: "మా వాడసలే పెంకి వెధవమ్మా. సరిగ్గా ఉంటున్నాడా?" అన్నాడు.

కోడలు సంతోషపడి నోరు విప్పింది... ఆయన అస్తమానం విసుక్కుంటారు. పొద్దున ఎనిమిదయినా అవకుండా నిద్ర లేవాలంటారు. యతంటే ప్రతంటారు....

"ఒకటేమిటి. రాసిరంపాన పెడుతున్నారనుకోండి మావయ్యా. నేనుకాబట్టి స ర్దుకుని పోర పొచ్చం లేకుండా రోజులు వెళ్ళబుచ్చుతున్నాను" అంది.

దానయ్య గుండె కరిగి నీరైపోయింది.

"రాలుగాయి వెధవ. రణ పెంకి వెధవ. నిన్నిలా బాధలుపెట్టి, నిన్న మా యింటి కొచ్చి మీ అత్తగారితో నీ మీద నాడీలు చెబుతాడూ, తప్పుకాదూ .... మొగుశ్శికొట్టి మొగసా లెక్కినట్టు ... అమ్మడూ చూడు. ఈ ముక్క నేనన్నట్టు మళ్లీ ఎక్కడేనా అనేవు సుమా" అన్నాడు.

"అనను మావయ్యా ఒట్టు. కాపరం చక్కపెట్టుకునే మార్గం చెప్పండి మావయ్యా" అంది కోడలు ప్రాధేయపూర్వకంగా.

"మార్గాలు నాకు తెలీవుగాని నేను గడించిన ముప్పైఏళ్ల అనుభవం చెబుతా. కీలకం తెలిసి మసలుకుంటే మీ ఇద్దర్నీ చిలకా గోరింకలంటారు. నలుగురూ అన్యోన్య దాంపత్యం అంటారు. ముచ్చటైన కాపరం అని ముచ్చట పడతారు" అంటూ దానయ్య తన 30 ఏళ్ళ సాంసారిక జీవనానుభవాలను చెప్పాడు.

"వెయ్యేల. నన్నూ మీ అత్తగారినీ ఆదర్శంగా తీసుకో. మా కాపరంచూసి కీలకం తెలుసుకో" అని హితోపదేశం చేశాడు.

కోడలమ్మ నోరూరగ చపులుబుట్ట వింది.

రాత్రి దానయ్య ఇల్లుచేరగానే 'గట్టిగా చివాట్లేశారా' అని అడిగింది భార్య.

"మొహం వాచేలా. నెల తిరగనీ" అన్నాడు దానయ్య కఠినస్వరంతో. అప్పాటికి అట్టే మాట్లాడడానికి చండిక కూడా ఒక్కరవ్వ జంకింది.

* * *

నెల తిరిగేసరికి కొడుకు కోడలూ ఇంటికి వచ్చి రెండురోజులున్నారు. వాళ్ళ కాపురం పొరపొచ్చం లేకుండా సాగిపోతున్న దన్న సంగతి ప్రతిమాటలోనూ కనపడింది చండికకు. కొడుకు ప్రయోజకుడై పెళ్ళాన్ని అదుపాజ్ఞల్లో పెట్టినందుకు మొదటి రోజు సంతోషించిందావిడ. రెండోరోజు వీళ్లిద్దరూ ఒక్కతాటిమీద ఎలా నడవగలుగుతున్నారు చెప్మా అనుకుంది. మూడో రోజున కోడలు పట్నం వెళ్ళిపోనామంది. అంతకుముందే ఇంకో రెండురోజులుంటా నన్న కొడుకు అర్జెంటు పనుంది అన్నాడు!

* * *

ఆరోజు రాత్రి చండిక అన్నం వడ్డించి దానయ్యను యీ విషయమై కదలేసింది. దానయ్య గంభీరంగా నవ్వి, 'మా కా నా చివాట్ల ప్రభావం. కోడలుపిల్ల పిల్లిపిల్ల అయిపోయింది' అన్నాడు.

చండిక పెదవి విప్పరించింది.

"ఏ మోసుమండి. అబ్బాయి కోడలుతో మాట్లాడినప్పుడు వాడి మొహంలో మీ ఛాయలే కనబడుతున్నాయి. ఉన్నమాట చెప్పాలంటే, మూర్తీభవించిన మీలా తయారయ్యాడనిపిస్తుంది" అంది.

కీలకం బయటపడిందనగానే దానయ్య మొహం ఒక్కరవ్వ చిక్కపోయింది...

"ఇదా మీరుచేసిన నిర్వాకం," అంది చండిక గుట్టు కనిపెట్టేసి.

దానయ్య ఆరోజు అర్ధాకలితో పడుకున్నాడు. మర్నాడు ఉపవసించాడు. మూడోనాడు లంకణం చేశాడు. ★

> న్యాయ: అయితే, ఈ ఆసామి ఆ అబ్బాయిని కొడుతూ ఉండగా నువ్వు చూశావా వన్న మాట.
>
> సాక్షి: మరేనండి. చితక బాదేశాడు పాపం.
>
> న్యాయ: నువు చూస్తూ ఊరుకున్నావా?
>
> సాక్షి: లేదండి. డజన్ అగ్గిపుల్లలు తగలేసి, అతికష్టంమీద చుట్ట ముట్టించుకున్నానండి.

ఉచితము

మీ అదృష్టము 1955-56

(పోస్టు బిళ్లలుగాని డబ్బుగాని పంపవద్దు)

ఒక పువ్వుపేరు తెలిపినా, లేదా పుట్టిన తేదీ తెలిపినా, లేదా ఉత్తరం వ్రాసేవేళ తెలిపినా చాలు. రాబోయే 12 నెలల తాలూకు సమగ్రమైన వివరాలు మీ బాధల పరిష్కార మార్గాలతో విజయ సాధనాలతో పంపబడును Mahalaxmi Jotish Ashram, P. B 1355, Delhi.